విశాలాంధ్ర

★ కథానిక

కౌలుదారు

ఈదర సాంబశివరావు

గుమ్మురైన తాళ్ళతోపది తాటాకుల గలగలలు, పక్షుల కిలకిలం నిత్యం అనుక్షణం వినిపిస్తూనే వుంటాయి ఆ తోపు మొగదలనే, దిన మొలలతో నలుగురైదుగురు పిల్లలు ఆడుకొంటున్నారు ఒకడికి గోచీవుంది మరొకడికి చిరిగి పేలికలైన చొక్కావుంది వాళ్ళల్లో కాల్లా చిన్నాడు రెండు తక్కపిల్లల్ని భుజాలమీదెక్కించుకొని గంతులేస్తున్నాడు వాడికి దగ్గర్లోనే ఆడపిల్లలాకె దుమ్ములో పొర్లాడుతున్నది మిగతా ఇద్దరు మగ్గురు చిన్న చిన్న దూడల్ని జతచేసి, దున్నం చటం, బండి లాగించటం ఆటకాయతనంగా చేస్తున్నారు అక్కడ పెద్దవాళ్ళెవరూలేరు నేలనుపట్టుకు దేకుతూ, ఒక ముసలవ్వ వాళ్ళ కొంచెం ఎడంగా వెళ్ళింది దగ్గర్లోనే తాటిబొంద కానుకుని చుట్ట కాల్చుకుంటూ కూర్చుంది. ఆ వ్వకు కుడిచేతివైపుక, రెండు చిత్రల కలిపి వేసిన గుడ్డపుయ్యాల్లో ఒక పసిగుడ్డు గాలికి వూగుతున్నాడు ఎదురుగా వున్న వేపచెట్టు క్రింద ఒకతెగిపోయిన నులక మంచం వుంది ఆ మంచంమీద కణుపుపడుతున్న ముసలాడొకడు మూలుగుకున్నాడు ఈ గల్ని తోలుకుంటూ మంచం కాళ్ళకట్ట మీద కూర్చుని, ఒక బుడ్డోడు, కుక్క పిల్ల కలసి మూతుల్లోవున్న కారపు మెతుకులు తింటున్నారు మూతుడు మీద కెగురుతున్న కోడిపిల్లల గుంపుని తోలేక సతమతమవుతున్నాడు ఆచిన్నాడు అదే పరపాయి గుడిసె, దాని ప్రక్కనే నుమారు నలభై యాభై ఇళ్ళున్నాయి అన్నీ పూరిగుడిసెలే ఒక్కదానిమీద కప్పు సరిగాలేదు దేకీ సరైనవాకిలి లేదు మెలికలుతిరిగిన కాలి దోవోకటి వంకలు తిరిగే తాచుపాములా ఆ వూరు నుండి పై గూడెంలోకి పోతుంది

పరపాయి గుడిసెకి కూర్పు వైపు గోడన కాస్తూత కంతవుంది గుడిసెలోకి రాకపోకలన్నీ ఆ కంతగుండానే జరుగుతుంటాయి అదే వాకిలి ఆ వాకిలికి చినిగిపోయిన చాపాకటి అడ్డం గట్టివుంది ఆ చాప, కుక్కానక్కాలాపలికి జొరపడి చట్టి పగలగొట్టకుండా కాపాడుతుంది ఆ గుడిసె వెనకవైపు గోడకాన్ని నిలబెట్టిన కాలుగు వాసాల మీద, ఒక మిగిలిన తడికేకుంది అదమోపపుల కొట్టం ఆ కొట్టులో పంగులు పొర్లాడుతున్నాడు గుడిసెకి ఎదరగా పెంటపోగుంది దాని ప్రక్కనే తాడిచెట్టు కాన్ని ముక్కోణంగా అమర్చిన రాళ్ళపొయ్యి పెంటపోగుచుట్టు చిల్లపెంకులు, కాలుగైగు ఓటకుండలు వున్నాయి పరపాయి గుడిసే, గూడెంలో కల్లా కొంచెం మెరుగు

పరపాయిది ఎంపెడంత సంసారం—నలుగురు పిల్లలు, పైగా కాలుచేతులుడిగిన తల్లితండ్రి పిల్లలింకా చేతికర్రకాచ్చే స్థితిలో లేరు అయినా, వాళ్ళుకూడ పుల్లబుడిసి ఏరికొస్తారు పరపాయి, పరపాయిపెళ్ళాం రేయింబవళ్ళు పొలాల్లోనే వుండేవస్తు నా సంతం అని చెప్పుకోలేరుకు పరపాయికి రెంటు భూమిలేదు అంచేత వూర్లో పెద్దరైతు రామయ్యగారిదగ్గర మూడెకరాల పొలికి పుచ్చుకున్నాడు ఆ భూమిమీద బండిదున్నటంతో ఆయుగాలం సతమతమయినా, ఆ ఆసామికిచ్చే కౌలుకూడ అస్తూబొస్తూగానే అవుతుంది, అయినా వ్యవసాయం మీదున్న మమకారంకొద్దీ, భూదేవిని నమ్ముకుంటే చెరుపెమిటి లెమ్మని, అలాగ తంటాలుపడుతున్నాడు ఈ పడెండ్లకం తిన్నా తినకపోయినా రామయ్యగారి కౌలుమాత్రం అనుకున్న మాటప్రకారం అరా పైసలతో ముద్ర పద్ధిగా చెల్లిస్తున్నాడు పైగా పాడి గేదె కన పాతికి బరగట్టులు, పండుగ రోజు గారెలకని పరి మానికల మినుము ఏటా రామయ్యగారింటి పంపుతూనేవుంటాడు పరపాయి వ్యవసాయంలు చేస్తానని ఇలు లెత్తింటిరి ఇయ్యాల దానికిరోగముస్తే మందిప్పచ్చలేక, పాతిక లంకనాలు చేసినదన్ని నాయింటికి తరుముతాడూ? దేనుకొన్నోడికి తప్పితే, కన్నోడికి తప్పుద్దా? సరేకానీ ఆ పరమాత్ముడి దయ అయినా అది బతికి ఎయలుపడితే —ఆ నలుగురు చూసుకుంటూ దాని నూకలు అదే కాచుకు తాగుద్ది పొద్దుటు జామున పాలి రామయ్య చెయ్యిచూచి ఇయ్యాల అమావాచ గాలట్టి కొంచెం ఎక్కువగానే వుందన్నాడు ఇంకా తగ్గిందో లేదో? ఏమైనా, అది ఆ పిల్లగాడి అదృష్టం ఇంటోది పురిటి ల్లోనుకొని

[illegible] మంగాని [illegible] గుడ్డ [illegible] ఆ [illegible] చేటీ, దానికేం ముసిస్తాగోగందా?

ముసలగా [illegible] ఎదపానికి వచ్చిన చిన్నర వల్లా బారీం ఇంతవరకు ఇయ్యక పోతని అగుగకే గాలాల్ని కోమటి రత్తయ్యగారు సందకాడ కాకేసెల్లింది? ఈ రోజు బిల్లు గీకుండ ఎడితే [illegible] గారి బకాయి ఎట్లా తీరద్దాట? దావ తెచ్చాడు, తెస్తే తేనీ, ఏకోటి అవుద్ది"

ఇంటక వెళ్ళేసరికి అమినా ఒక్క వారంటు తీసుకొని, భూశయ్యగార్ని వెంటేసుకొచ్చాడు పనిలో పని లేమ్మని అమినా చీకులో ఐదు రూపాయలు బెట్టి రామయ్యగారుకూడ బకాయి పైకం వసూలు చెయ్యమని చెప్పి అక్కడే నుంచున్నాడు గుడ్లూడేసి గూడ తెలియకుండా, నుదుటులు గక్కుకుంటూ వచ్చిన కోమటి రత్తయ్య, వాళ్ళి కెదురుగా నుంచున్నాడు, "యాముంలో ఖుగా మాల్సు" గొంగు క్కుంటూ మళ్ళీ మైకంలో పడ్డాడు పరపాయి

ఏనిపించుమల్లీ!

అపసరాల

ఉయ్యాలలోబిడ్డ ఊగుతూవున్నాడు
ఉరికురికివచ్చావు గోదావరీ
ఉప్పెనలు తెచ్చావు గోదావరీ
తెప్పలుగ ఊళ్ళన్ని తేల్చావు గోదావరీ!!

పొయ్యిమీ దాపాలు దింపనేలేదమ్మ
ఎసరులో బియ్యం పోయనేలేదమ్మ
ఇంతలోనే, నేల పొంగుతూ లేచావు
ఊళ్ళ కనురులకునువ్వు ఎరురు లెత్తేవు!!

సంతకెళ్ళిన 'సామి' తిరిగిరానేలేదు
'పురుగుముట్టినతువు' తేరుకోనేలేదు
తుమ్మచెట్టులనీడ దూడ మేస్తోందమ్మ
వీధిలోపిల్లలు ఆటలాడుతున్నారు
లంక కెళ్ళినరైతు కూడుకేరాలేదు
పాలేరుకోడలకు ప్రసవవేదనట్లే!
మెరుపల్లెవచ్చావు గోదావరీ!
మేడల్ని ముంచావు గోదావరీ!!

ఎప్పుడెప్పుడుఅంటు
కళ్ళ వత్తులు పెట్టుకె
దురు తెన్నులు చూడు
వరి వెన్ను కనురెప్పలో
దూలాలు తూలాలు మోపావు తల్లీ!
వలయాలుగా తిరిగి తెచ్చావు ప్రళయాలు!!

సుడులతో పడులతో ఘురులతో
పొంగుతూ పరవళ్ళు తొక్కుతూ
నిలువెత్తునా పొంగి
నింగినే మున్నుతో మెత్తావు!!

గట్టును గుట్టలను
పుట్టను చెట్టను
మేడలూ మిద్దలూ
పిల్లలూ పట్టాలు
బొంగరాలుగ నేల
తిప్పుతున్నావేల ఈవేళ! గోదావరీ!
తలీ! గోదావరీ!!

ఎరిపైరు పొట్టలో పాలు దిగనేలేదు
కట్టకడపటి మడి కలుపుతీతకూ వుంది!
చెరుకురింకా తీపులెత్తనేలేదు
మొవ్వాకు పువ్వులతో కదళి సంసారం
గిలిగిచ్చు కాయలా గలగలలుముంది!!

ఇంతలోనే, నేల ఘనులుకొడుతూ రేచి
[illegible] ఘనులను గొలుసులను కట్టలు వంతెనల్
వెర్రివేనుగవై త్రేంచుకుని పద్దావుగోదావరీ!
కొండచిలువవైనోట మింగ ప్రతిల్లీ!!

ఎవరింటపుట్టావో
మా గాటపడావు
తెలుగులకు కోడలవె! గోదావరీ!
సిరిసంపదలనిచ్చు గోదావరీ!!

ఎప్పు డెప్పుడు అంటు
వేసారి వేసారి చూడగా
ఈసారి గోదావరీ!
ఈసారి నీ రె! గోదావరీ!!

'ఎర్ర న రేపుకై' ఎదురు [illegible]స్తున్నాము
ఈ ప్రభుత మమ్మల్ని ఆదుకోలేదమ్మ!
పోనీ, నీనైన కడుపుచల్లని తల్లి!
రేపల్లె పడవల్ని మనులుకోనీవమ్మ!!
తెలుగులకు కోడలవె గోదావ!
శంకరాభరణాలు వినిపించుమమ్మ!!

ప్రజల అండదండలే కాశ్మీర్‌కు శ్రీరామరక్ష

అమెరికన్ల కుట్రలను అరికట్టవలసిన ఆవశ్యకత

నైసర్గిక ప్రాధాన్యతగల కాశ్మీరును తమ గుప్పిట వుంచుకొనవలసిన ఉద్దేశ్యంతో అమెరికన్ సామ్రాజ్యవాదులు కాశ్మీరులో చాల సంవత్సరాల నుండి కుట్రలను పన్నుతూ వస్తున్నారు 'స్వతంత్ర' కాశ్మీర్ నినాదంతో అమెరికన్‌లతో చేతులు కలిపి పతనమైన షేక్ అబ్దుల్లా, అతని నినాదం వెనుకవున్న అంతరార్థం ఈవ్యాసం వివరిస్తూ, యింకా కొనసాగుతున్న అమెరికన్ల కుట్రలను అరికట్టవలసిన ప్రజాతంత్ర వాదులను హెచ్చరిస్తున్నది

మొట్ట మొదట షేరియా - ఎర అబ్దుల్లాతో మతకాలాడడానికి వాత అబ్దుల్లా! అమెరికన్ల ఎమ్టీ కార్యక్రమంలో 'విముక్తి' చేయబడ్డ దీవులు అమెరికన్ విముక్తి అంటే విప్లవ ప్రతీఘాతుక చర్యలని అర్థం కాశ్మీర్ లోయకు అమెరికన్ సెనెట్ వాషింగ్టన్ నుండి 100,000,000 పంపించినదని వినికిడి

ఇటీవల కాశ్మీరులో జరిగిన సంఘటనలు, అబ్దుల్లా మంత్రివర్గ పతనం అరెస్టులు, కాశ్మీర్ పరిస్థితులను తొలి నుంచి జాగ్రత్తగా పరిశీలిస్తూ వస్తున్న వారికి ఆశ్చర్యం కలిగించలేవు పరిస్థితులలో వచ్చిన మార్పు మే 3 వారంలోనే, నేషనల్ కాన్ఫరెన్సు జరిగిన ఎది దినాలలోను సూచింపబడింది ఇదివరకు తాము నిర్ణయించుకున్న విధానానికి కట్టుబడివుండబోమనీ, కొన్ని పరిమితులమేరకే ఇండియాతో కాశ్మీర్ చేరగలదనీ, అబ్దుల్లా నాటి సమావేశంలో వ్యక్తం చేశాడు

స్వతంత్ర కాశ్మీరు నినాదం

నాడు "స్వతంత్ర కాశ్మీర్" అనే నినాదం స్పష్టంగా వినిపించకపోయినప్పటికీ, షేక్ అబ్దుల్లా ఎరిమిదు సమావేశాలలో 'ఫ్రీ ఒడెంబడికకు' అభ్యంతరం చెప్పాడు కాని అతని భ్యంతరం, వర్కింగ్ కమిటీలోని అత్యధిక సభ్యుల నిరసనకంటే ప్రోసిపుచ్చాడు

అయితే షేక్ అబ్దుల్లాలో కాలవస్తున్న ఈ "వింత ఎరుగామానికి" అతని సహచరులు ఆశ్చర్యపడ్డారు కాని అతని మనస్తత్వం పుస్తకంలో కలిగిన మార్పు శ్రీనగర్‌లో ఎవరికీ తెలియని రహస్యం కాదు మే నెలలో స్టీవెన్సన్ శ్రీనగర్‌వచ్చి షేక్ అబ్దుల్లాతో మతకాలాడినది మొదలు, నాటి కాశ్మీర్ ప్రధాని బక్షీగారంగా ప్లేటు ఫారం యిచ్చాడు స్టీవెన్సన్ రెండువాస్తు అబ్దుల్లాను కలుసుకొని మంతనాలు నడిపాడు ఒకసారి 7 గంటల డీస్టసమావేశం వారిరువురిమధ్య జరిగింది

జమ్మూప్రజల కనీస కోరికలను నెరవేర్చుటకు బదులు, అబ్దుల్లా యిదంతా భారతదేశంలోని మతశక్తుల ప్రభావమని చెబుతూ వచ్చాడు

కాశ్మీర్ లోయలోని ప్రజలకు తమ ప్రభుత్వంపట్ల అసంతృప్తి చెందుతున్నారని, ఆర్థికస్థితి బాగాలేకపోవడం శోచనీయం అని అబ్దుల్లా ప్రకటించాడు ఇదివరకే కాశ్మీరులోని ఎన్నో పెద్ద పెద్ద అవినీతి, లంచగొండితనం, పరపాలనలో లోపం లేకపోవడం, ముఖ్యంగా భూమిసంస్కరణలపట్ల ప్రభుత్వ మనుసు నించి ద్రోహపద్ధతులు, ప్రజలలో అసహనం నిరుత్సాహాలను కలిగించాయి

ప్రజల కష్టనష్టాలను తమ సొంతమనుకోవడమే గాక, అబ్దుల్లా వారి గృష్టిని మరొకవైపుకు త్రిప్పడానికి ప్రయత్నిస్తూ "స్వతంత్ర కాశ్మీర్" నినాదం ఆలపించాడు

రోతి వడ్రంగపు పని

ఈ నినాదం అమెరికన్‌లకు గిలిగిలి, ఒక గీత, ఆ గిలిగింతలు ప్రదక్షిణ చేస్తూ అబ్దుల్లా పతనమయిన తమ స్వతంత్ర కాశ్మీర్‌కు అమెరికన్ డాలర్లు దానం చేయగలమని వాగ్దానం చేశాయి ఆసియాకు కాశ్మీరుకు స్విట్జర్లాండువలె తీయాలని చేయవచ్చునని అమెరికన్‌ల ఆశ, ఈ ఎరకు అబ్దుల్లా చిక్కుకుని "స్వతంత్ర కాశ్మీర్" నినాదం కలలుకన్నాడు

ఈ దోవాలలో మరొక గొప్ప నమ్మకం అతనికి పొగిరింది ఇండియా-పాకిస్తాన్‌లకు మధ్య కాశ్మీర్ సమస్యలు వుంచు, సాధ్యమైనంత తొందరగా సౌకర్యాలు రెండు ప్రభుత్వాలకుంచి పోదవచ్చనీ, "రం" [illegible] అనుకుంటాడు అబ్దుల్లా

అబ్దుల్లా దేశంలోనే యత్నాన్ని అమెరికా గ్రహించి దిగాని, ఇంతవరకు బహిరంగంగా అబ్దుల్లాకు తన్నులను వెలగేగ, తాను యిచ్చే సహకారాన్ని మాత్రం [illegible] కొనుగోటు పడింపుపుకు అకస్మాత్తుగా తొలగిపోయింది గనుక, దాహాటంగా వాషింగ్‌టన్‌నుంచి స్టీవెన్సన్ ద్వారా [illegible] ప్రారంభించింది

ప్రారంభించిన అమెరికన్ ప్రముఖుడు, స్టీవెన్సన్, అమెరికా రాయబారి ఎలెన్, అతని సలహాదారులు లీచ్ బ్లేన్, ఏడమ్‌లు, వీరిలో ఏడమ్ సతీమణి కూడా పాల్గొంటూవుండేది అమెరికా రాయబారి హోటల్‌కి శ్రీనగర్ వస్తూపోతూ వుండేవాడు

అమెరికనుల పాచికు

అబ్దుల్లాతో జరిపిన మంతనాలు సంతృప్తికరమైనవా, డల్లస్, అధికార పూర్వకంగా నెహ్రూ, మహమ్మదాలీలకు తమ నిర్ణయాలను తెలియపరిచాడు జూన్ 1వ తేదీన వాషింగ్టన్ నుంచి రేడియోలో ప్రసంగిస్తూ డల్లస్ తాను "కాశ్మీర్ సమస్యను చాల నేర్పుగా కట్టుబాట్టుగా" ఇండియా పాకిస్తాన్‌లు ఎదుర్కొనగలవని పుటుందని చెప్పానని పేర్కొన్నాడు

అమెరికనుల కాశ్మీర్ వ్యవహారాన్ని "సాక్షు"పరచి మేరలు లిగించి కట్టుబాట్టుగా చేశారు గనుక, యిక ధ్యం లేదనే అనుకున్నారు తాము కోరిన పథకానికి రెండు తలలు, రెండు కోరలు వుంటేనే సాగుతుంది ఒక ప్రక్కయిలా కుట్రలు పన్నుతూ, మరొక ప్రక్క మతి వైమనస్యాలను రెచ్చగొట్టాలని తలచారు జమ్మూ పై సాగే ఆందోళనకు మత తత్వవాదులకు అమెరికా మద్దతు వున్నదని ఢిల్లీలో ఒకరి అభిప్రాయం వుంది లాయి ఆండ్రస్ ఆర్ ఎస్ ఎస్ తో ఎడతెగకుండా మంతనాలు సాగిస్తూనే వచ్చారు

నాగపూర్ నుంచి జూన్ 10వ తేదీన డాక్టర్ ఖరే గావించిన పత్రికా ప్రకటన ఇక్కడ ఉల్లేఖించకుంటే ఇది నిజమని తేలుకుంటు, "అమెరికన్ స్టేటు సెక్రటరీ మిస్టర్ జాన్ ఫాస్టర్ డల్లస్ ఇండియా, పాకిస్తాన్ ప్రధాన నగరాలను దర్శించిన తరువాత, పరిస్థితులలో ఆకస్మిక మార్పులు వాటిల్లినవి" అని పత్రికా ప్రకటనలో పేర్కొంటూ డాక్టర్ ఖరే "ఈ దృష్ట్యా జమ్మూ ఆందోళనను విరమించుకోవలసినదిగా" శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీకి విన్నపం చేశాడు!

వైద్యక ప్రాధాన్యతగల, సంపన్నవంతమైన కాశ్మీర్ లోయలో కుట్రలు పన్ని అమెరికన్ జాగుపాము గుర్రును పెట్టింది ఒక వంక జమ్మూ ఆందోళనను రెచ్చగొట్టి, జమ్మూ కాశ్మీర్‌లకు అడ్డుగోడలను కట్టడం, మరొక వంక ఇండియా నుండి కాశ్మీర్ వేరుండి స్వతంత్రంగావుండాలనే జూటులలో డాలర్లను గుమ్మరించి కాశ్మీర్ నాయకత్వాన్ని తమచేతి కీలుబొమ్మలుగా చేసుకోవడం! ఇదీ అమెరికనుల వ్యూహం!

గోతికాడ నక్కలు

అమెరికన్ సామ్రాజ్యవాదుల ఎత్తుగడలు దేశకవి స్పష్టంగా రూపొందింపబడ్డాయి నేషనల్ కాన్ఫరెన్సు ఎన్నికల ఖర్చులకు ఎంతగుంతలో చూద్దామని సమయంకోసం నిరీక్షిస్తూ కూర్చున్నారు అబ్దుల్లాను తెరమీద బొమ్మగా చేసుకున్నారు, అబ్దుల్లా పలుకుడి కలవాడు కనుక తొందరపడబోయే స్థానాలకు భంగం కలగబోదని అమెరికన్లు అంచనా వేసుకున్నారు ఎన్నికలలో అబ్దుల్లాను బలపరుస్తున్న వార్తలు ఎప్పుడు వస్తాయా అని గోతికాడ నక్కల్లాగ, ఆవురావురుమంటూ అమెరికన్లు కూర్చున్నారు అలాగ వార్త రావడ మేమిట పచ్చకెండా ఎత్తు తమ పాచికలను కొనసాగించి స్వతంత్ర కాశ్మీర్ నినాదాన్ని ప్రచారం చేయడమే! రెండూ ఒకేసారి జరిగి తీరుతుందని నిర్ణయించారు

కాని వార్తలు ఎడంతో [illegible] చేతులూ చల్లబడ్డాయి శ్రీనగర్‌లో సహితం అబ్దుల్లా మురా పూర్తిగా ఓడిపోయిందనే చాపుకబురు [illegible] గా వచ్చింది

వరాంతిరబడి యుద్ధ సరళి శ్రేణిని కాపలా కాయవలసిన తమ బాధ్యతను వదలిపెట్టి, యు [illegible] పరిశీలకులను నే [illegible] ఉద్యోగులు శ్రీనగర్‌లో గుమిగూడుకూ వుండేవారు శ్రీనగర్‌లో రోడ్లన్నీ వీధులన్నీ అమెరికన్ల కాగ్గ హడావుడితో నిండిపోయేవి యుద్ధకాలంలో అమెరికన్‌ల ఎగా విచ్చలవిడిగా విహరించేవారో అదే విధంగా నేడు వైగవిహారం చేయసాగెరు

అమెరికన్ రాయబార కార్యాలయ ప్రధాన కార్యదర్శి శనివారంప్రొద్దున్నే అనగర్ వచ్చాడు కరణ్‌సింగ్‌తో ఆఖరుసారి సమావే నంతరం, అబ్దుల్లా గుల్మర్గ్‌కు వెళ్ళిపోయాడు అతడు వెంటనే ఈ అమెరికన్ కార్యదర్శి కాయలో వెళ్ళబోతూండగా, మార్గమధ్యంలో అడ్డగింపబడి వెనకకు తిరిగి వేయబడ్డాడు

కాశ్మీర్ ప్రభుత్వ యాత్రికుల బ్యూరోకు డైరెక్టరయిన శ్యాంలాల్ అమెరికన్లకు అబ్దుల్లాకు మధ్య దెబ్బ్యం నడిపేవాడు అబ్దుల్లాతోపాటు ఇతనిని కూడా అరెస్టు చేశారు

అమెరికన్ల ప్లాన్లు తలక్రిందులయినా వారికుట్ర బయటపడినా ఇంకా మిత్తిత్తపు పనులు మాత్రం విరమించుకోలేదు వారి కుట్రలు యింకా సాగుతూనే వున్నాయి ఒక అమెరికన్ యువతి పాకిస్తాన్ నుండి కాశ్మీర్‌కు రహస్య వర్తమానాలు తెస్తుండగా పట్టుకోబడింది కాని ఆ రహస్య పత్రాలు ఆమె, ఇంకొక అమెరికన్ యువతికి చేరవేయ గలిగింది!

బహిరంగంగా ఈవిద్రోహచర్యలను సాగిస్తున్న యు యస్ ఉద్యోగుల ప్రత్యేక సౌకర్యాలను రద్దు చేయగలమని కాశ్మీర్ ప్రభుత్వం ఆగస్టు 11న ప్రకటించినది అంటే, ఈ విద్రోహుల చర్యలు ఎంత విపత్కరమో తెలియగలవు కాశ్మీరు విదేశాంగ వ్యవహారాలను చూస్తున్న భారత ప్రభుత్వం ఈ "నిర్రోగా అమెరికన్ పరిశీలకులపై" చర్యలు తీసుకోనవలసిన కాశ్మీర్ ప్రభుత్వం కోరింది నేషనల్ కాన్ఫరెన్స పత్రిక "ఖిద్మత్" అమెరికన్ల [illegible] పత్రికలను నిషేధించి ప్రజల అండదండలే కాశ్మీర్‌కు శ్రీరామరక్ష!

కాశ్మీర్ రక్షణకు మార్గం

స్వతంత్ర కాశ్మీర్ నినాదాన్ని ఈడ్చుకొనివాడు యిచ్చి ఆనాడు ఇండియాతో కాశ్మీర్ తెగతెంపులు చేసుకుంటున్నదని ప్రకటిస్తూ భారత సైన్యాలు కాశ్మీర్ వదలగలమని హెచ్చరిం, [illegible] ఓడు (అమెరికను)

సూలువాసిలో బెడిసిన 'మహారాజ యోగం'

షేక్ అబ్దుల్లాను పట్టవలసిన మహారాజయోగం సూలువాసిలో తప్పిపోయింది కాశ్మీర్‌లో తిట్టవేసిన పరిశీలకులూ, అబ్దుల్లా మురావారూ కలిసి "స్వతంత్ర కాశ్మీరా"నికి ఒక రాజ్యాంగాన్ని, దాన్ని అమలు జరపడానికి ఒక పథకాన్ని తయారు చేశారు కాని దానికి తుది మెరుగులు దిద్దుతూన్న సమయంలో ఎడుగు పడ్డట్టు అబ్దుల్లాకు ఉద్వాసన, అరెస్టు ఎదురయాయి



పరిశీలకులు అబ్దుల్లాని మద్దుగా "మాఅబ్దుల్లా" అని ఎలుస్తూవుండేవారు అబ్దుల్లా కూడా మురిసిపోయి తాను రాజు అయిపోయినట్లే అనుకొనేవాడు

అంగుళాన పరిశీలకులు తయారుచేసిన "స్వతంత్ర కాశ్మీర్" రాజ్యాంగంలో ఆ విషయాన్ని చెర్చాలని పట్టుపట్టాడు కాని అబ్దుల్లాను కాశ్మీర్ బాదుషాగా రాజ్యాంగంలో పేర్కొనడానికి పరిశీలకులు తటపటాయించారు ఈ విషయమై అమెరికాతో ఉత్తర ప్రత్యుత్తరాలు ఇంకా సాగుతూండగానే కథ అడ్డం తిరిగింది

అసలు ప్రతీక్షుండరినీ ఒకరొక్కర్ని ఏదో నెపంతో అరెస్టు చేసి, అబ్దుల్లా కాశ్మీర్ స్వాతంత్ర్యాన్ని ఇటు ప్రకటించడం, అటు పరిశీలకులు స్థానం, ఆతర్వాత అమెరికాతో పరస్పర సంధి ఇవన్నీ ఏక కాలంలో జరిగి పోవడానికి ఏర్పాట్లు

అయాయి కాని అబ్దుల్లాకి బాదుషా అయే యోగం సూలువాసిలో బెడిసి పోయింది

వెంటనే కలుగజేసుకోవలసిందని విన్నవించాలని అబ్దుల్లా తలచాడు అమెరికా "బహుబాగు అని తాళం వేసేంది అయితే తలలోపునే దేశభక్తులకు ఆ రహస్య పత్రాలు దొరికిపోయాయి అమెరికన్‌ల కుట్ర భగ్నమయింది

స్వతంత్ర కాశ్మీర్ నినాదం వెనుక ఇంతటి కుట్ర వున్నది కనుకనే బక్షీ గులామ్ మహమ్మద్ మొదటి నుంచీ వ్యతిరేకిస్తూ వస్తున్నాడు ఆగస్టు 9న రేడియోలో ప్రసంగిస్తూ ఆయన ఇలా అన్నాడు "సామ్రాజ్యవాద దేశం చేతిలో బొమ్మగా వుండబోయే స్వతంత్ర కాశ్మీర్ అంటే భారత పాకిస్తాన్ దేశాల ప్రజల స్వాతంత్ర్యానికి ఎంతో హానికరం వారిస్వేచ్ఛకది అతి ప్రమాదకరం భౌగోళిక ప్రాధాన్యత దృష్ట్యా కాశ్మీర్‌ను ఇట్టిస్థితిలో వుంచడమనేది అంతర్జాతీయ వివాదాలకు ప్రోత్సహించడమనే అర్థం మనలను అతి ప్రమాదకర పరిస్థితులలోనికి నెట్టి కాశ్మీర్‌ను మరొక కొరియాగా తయారు చేయడమే సామ్రాజ్యవాదుల పన్నాగం"

నేషనల్ కాన్ఫరెన్సులోని సామ్రాజ్యవాద వ్యతిరేకుల బలం, అధికమత్తత కాశ్మీర్‌ను రక్షించింది తమ దేశ క్షేమానికి స్వాతంత్ర్యానికి ముప్పు కలగబోతున్నప్పుడు, అందుకు అబ్దుల్లా కారకుడ తున్నప్పుడు తా మిది వరకు అతనిని మన్నించినా, సమయోచితంగా అబ్దుల్లాను నిర్బంధించడంలో వారు వెనుదీయలేదు వారి రాజకీయ వైతాళికుడు మహత్తరమైనది కనుకనే చెక్కుచెదరకుండా తీసుకోవలిగారు కాశ్మీర్ స్వాతంత్ర్యరక్షణ అన్నది కాశ్మీర్ ప్రజా ఉద్యమంపై ఆధారపడి వుంది

షేక్ అబ్దుల్లాను తొలగించింతమాత్రాన కాశ్మీర్‌కు కలిగిన ప్రమాదం పూర్తిగా తొలగిపోలేదు బ్లాకులాంటి మహమ్మగ్గ సూచించిన సంస్కరణలను కార్యక్రమం దిగ్విజయంగా ప్రజల సహకారంతో అమలు జరిపినప్పుడు కాశ్మీర్ స్వాతంత్ర్యం కంటికొట్టలోపలే పరిరక్షింపబడగలదు ప్రజల అండదండలే కాశ్మీర్‌కు శ్రీరామరక్ష!

చి వ ండి

జ మ్మూ నుం

ప్రజాపరిషత్తు ఉద్యమం దాని నిజస్వరూపం

వెల 0—2—0